






PARENT
MEETING




**'అందరూ ప్రభుత్వ కళాశాలలోనే చదవాలి'**

మంథని మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ సందర్శించారు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని విద్యార్థులను కోరారు. డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాలు లేకుంటే.. మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పనులు జరిగేలా చూస్తామన్నారు. కళాశాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు.






నవతెలంగాణ

# కళాశాల అభివృద్ధికి తోడ్పడతాం

## మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



**నవతెలంగాణ - మంథని**

కళాశాల అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మల్లెపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పలు సమస్యలు తెలిపారు. అప్పటికప్పుడే కొన్ని సమస్యలు పరిష్కరించారు. మిగతావి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.తాహెర్ హుస్సేన్, కో ఆర్డినేటర్ డాక్టర్ భారత్, అకడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.